తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

సోమవారం 05 జనవరి 2026 | పేజీలు : 8



## పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా

# పటిష్ట చర్యలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం రూరల్, జనవరి 04 (జనంసాక్షి):** పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, ఏదులాపురం మునిసిపల్ పరిధిలో గత రెండు సంవత్సరాలలో 56 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి టెంపుల్ సిటీలో 33 లక్షల 90 వేల రూపాయలతో, చిన్న తండాలో 20 లక్షల 33 వేల రూపాయలతో, సూర్యనగర్ లో 24 లక్షల 87 వేల రూపాయలతో, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో 24 లక్షల 87 వేల రూపాయిలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఏదులాపురం పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలో గత రెండు సంవత్సరాల కాలంలో 14 కోట్ల రూపాయలతో వివిధ మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సంక్షేమ కార్యక్రమాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.పెద్దతండాలో నూతనంగా నివాసం ఉంటున్న ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అంగన్వాడీ భవనం నిర్మాణానికి మిగతా 2లో

## హెల్మెట్ లేకుంటే పెట్రోల్ బంకుల్లో 'నో పెట్రోల్'

### చండూరు ఎస్.ఐ ఎన్. వెంకన్న



**చండూరు జనవరి 4 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు చండూరు ఎస్సై వెంకన్న తెలిపారు. నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్-2026లో భాగంగా రాబోయే జనవరి 7, 2026 నుండి హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయ కూడదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గారి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పెట్రోల్ బంక్ యజమానులకు కూడా ఈ విషయమై స్ట్రిక్ట్ ఆర్డర్స్ జారీ చేశామన్నారు.ఎన్. సి.ర్.బి రికార్డుల ప్రకారం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 31.5 శాతం మరణాలు కేవలం హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్నవేనని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న ప్రమాదాల్లో కూడా తలకు గాయాలై ప్రాణాలు పోతున్నాయన్నారు. నూతన నిబంధన జనవరి 7వ తేదీ నుండి ఎవరైనా హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం బంకులకు వస్తే, వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పెట్రోల్ పోయ బడ దు. ప్రజలందరూ ఇళ్ళ నుండి బయట కు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. రైతులు పొలం పనులకు వెళ్ళేటప్పుడు కూడా నిర్లక్ష్యం చేయ కుండా హెల్మెట్ ధరించాలని, తద్వారా తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. మీ అ జాగ్రత్త వల్ల మీ కుటుంబాలు రోడ్డున పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే అని ఎస్సై వెంకన్న హితవు పలికారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిం చి, సురక్షిత ప్రయాణాన్ని అలవర్చుకోవాలని కోరారు.

## వీధుల్లో వీధిలైట్ల ఏర్పాటుకు

# సర్పంచ్ చొరవ

**నూతనకల్ జనవరి 4( జనంసాక్షి)**

మండల పరిధిలోని నూతనకల్ గ్రామపంచాయతీ లోని అన్ని వీధులలో వీధిలైట్లను ఏర్పాటు చేయడంలో సర్పంచ్ చొరవ చూపారు గ్రామంలో ఆదివారం సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ప్రతి వీధిని పర్యటిస్తూ గ్రామపంచాయతీ సిబ్బందితో కరెంటు స్తంభాలకు వీధిలైట్లను ఏర్పాటు చేయాలని గ్రామం మొత్తం చీకటి లేకుండా వెలుగులు నింపాలని ఆదేశించారు గ్రామంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఉప్పుల వీరు యాదవ్ సురేందర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నేరేడుచర్ల (జనంసాక్షి ):** పదో తరగతిలో కలసి చదువుకున్న విద్యార్థులంతా 25 ఏళ్ల తర్వాత ఒక చోట చేరి సందడి చేశారు. ఆదివారం పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల 2001 పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల నందు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య స్మృతులను ఆనందోత్సాహతో గుర్తు చేసుకుంటూ గడిపారు ఆనాటి ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, ఉపాధ్యాయులు పి. చంద్రరెడ్డి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు ను ఘనంగా సత్కరించారు. తమ ఉన్నతకి కారణమైన పాఠశాల మౌలిక వసతుల కల్పనకు తమవంతు సహకరిస్తామని తెలిపారు.ఈ



కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిహెచ్ నాగయ్య,పిల్లలమర్రి నరేష్ ,చందమల్ల సురేష్, ఇంజమూరి సైదులు, అక్కల దేవి నాగేంద్ర, చిన్న సైదులు, నాగేశ్వరరావు, వగ్గు రవి, వీరయ్య, ఎల్ రవి, గోపి.జి .రాంబాబు, జనార్ధన్, మేడి శేఖర్, పత్తిపాటి శ్రీను,బచ్చలకూరి అరుణశ్రీ ,శాంతి, సరిత, మంగతాయారు, విజయనిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

### సూర్యాపేట టౌన్ సీఐ వెంకటయ్య

**సూర్యాపేట (జనంసాక్షి):** క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యమని సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రం 19వ వార్డు అంబేద్కర్ నగర్ లో తగ్స్ ఆఫ్ బిఎస్ఎన్ భగత్ సింగ్ నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా క్రీడాకారు లకు శు భాకాంక్షలు తెలిపారు. యువకు లతో కలిసి క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. క్రీడలతో శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు.క్రీడల వల్ల స్నేహభావం పెరుగు తుందని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలు పోటములు సహజమని, ఓడిపోయినవారు గెలిచేందుకు మరలా ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ



నాయకులు మొరిగాల ఉపేందర్ గౌడ్ ఆర్థిక సహకారంతో మొదటి బహుమతి 20 వేలు, రెండవ బహుమతి 15 వేలు,మూడవ బహుమతి 10 వేల రూపాయల నగదు బహుమతులను ప్రకటించారు.ఈ టోర్నమెంట్ 4వ తేదీ నుండి13వ తేదీ వరకు జరగనుంది.ఈ కార్యక్రమంలో మాడుగుల నవీన్, అంగిడి ఉపేందర్,ఎర్ర మాధవరెడ్డి, పుల్లయ్య, యూత్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రవితేజ, నవీన్, శాంతి వర్ధన్, ఖదీర్, భార్గవ్, మనీ, రాహుల్, రాజు, రాజేష్, దీక్షిత్, భారత్, నితిన్, అరుణ్, శరత్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా పటిష్ట చర్యలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రతిపాదనలు అందించాలని, ఇండ్లపై నుంచి విద్యుత్ తీగల తరలింపు పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఏదులాపురం పాత గ్రామ పంచాయతీలో అభివృద్ధి కోసం 56 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీలో గతంలో వచ్చిన వరదలు దృష్ట్యా ప్రభుత్వం నష్టపోయిన కుటుంబాలకు కొంత సహాయం చేశామని భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా 580 కోట్ల రూపాయలతో మున్నేరు నదికి రిటైనింగ్ వాల్ యుద్ధ ప్రాతిపదికన రాబోయే వర్షా కాలం నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం రాబోయే 10 రోజులలో కాలనీలో అవసరమైన మరమ్మత్తు పనులు కూడా చేపడతామని అన్నారు. సన్న బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల పంపిణీ, పేదల గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, గురుకులాల్లో విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకుంటున్నామని, ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఏదులాపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, సీసీ రోడ్లు, డ్రైయిన్ ప్రతి వార్డులో కల్పించేందుకు చర్యలు చేపడుతూ పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్రాలపాడు తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు సునావత్ భారతి నిర్మించుకున్న ఇంటి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి డబ్బులు జమ అయినది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ్ బాబు, ఏదులా పురం మునిసిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు నో హెల్మెట్ నో పెట్రోల్

## ఇకపై హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంక్ వెళ్తే నో పెట్రోల్

## ఎస్ఐ అజ్మీరా రమేష్, తహసిల్దార్ నరేందర్




**కొండమల్లేపల్లి, జనవరి 4 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం జాతీయ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా నో హెల్మెట్ నో పెట్రోల్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. ఆదివారం పోలీస్ స్టేషన్ లో తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్ తో కలిసి పెట్రోల్ బంకుల యజమానులతో నో హెల్మెట్ నో పెట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి, సురక్షితంగా ప్రయాణించి మీ భవిష్యత్తును భద్రపరుచుకోవాలని వాహనదారులకు సూచించారు. మానవ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు వాహనదారులు సామాజిక బాధ్యతగా నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైన చోట కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలో ఉన్న పెట్రోల్ బంకుల యజమానులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించిన వారికే పెట్రోల్ పోయాలని తెలిపారు. ఇకపై ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్టులు కచ్చితంగా ధరించాలన్నారు. అవసరమైన చోట పెట్రోల్ బంకుల యజమానులు నో హెల్మెంట్ నో పెట్రోల్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇకపై వాహనదారులు ఎవరైనా మద్యాన్ని సేవించి, అతివేగంగా వాహనాలు నడిపినా, డ్రైవింగ్ లైసెన్స్ నంబర్ ప్లేట్, వాహన రిజిస్ట్రేషన్ పేపర్స్ లేకున్నా మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ సమావేశంలో పెట్రోల్ బంకుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కనువిప్పు-శంఖారావం దృశ్య కావ్యాలను

## ఆవిష్కరణ ముఖ్యఅతిథిగా జన్వాడ రామస్వామి







**భువనగిరి,జనవరి 4(జనంసాక్షి)** విశ్రాంత ఉద్యోగస్తుల భవనంలో లెక్కల మల్లారెడ్డి రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు రచించినటువంటి కనువిప్పు–శంఖారావం అను రెండు దృశ్య కావ్యాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ పోరెటి రంగయ్య సబ్ అధ్యక్షత వహించారు. రామస్వామి ప్రముఖ కవి రిటైర్డ్ ప్రిన్సిపల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా బండారు జయశ్రీ, జిల్లా రచయితల సంఘం కార్యదర్శి, శెట్టి బాలయ్య యాదవ్, కే మోహన్ రెడ్డి, జిల్లా పెన్షనర్స్ అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. వరకట్నానికి వ్యతిరేకంగా ఇతివృత్తంగా తీసుకొని కనువిప్పు మరియు దేశ రక్షణలో యువకుల పాత్రను ఇతివృత్తంగా తీసుకొని శంఖారావం అనే నాటకాలను రచించి అలనాడు 1970 సంవత్సరంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో నిర్వహించిన పోటీలలో మరియు ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించి ప్రథమ బహుమతి అందుకున్న కనువిప్పు నాటక నాటి బాల నటులు డాక్టర్ వల్లాల అమరేందర్, కోక్కలకొండ నిమ్మయ్య, మరియు మెరుగు దేవరాజు ఆ నాటకమును ముద్రించి ఈరోజు పుస్తకావిష్కరణ చేయడం జరిగింది. ఈ రెండు డాక్టర్ జన్వాడ రామస్వామి ఆవిష్కరిస్తూ గ్రంథ సమీక్ష నిర్వహించారు. ఈ పుస్తకాల రచయిత లెక్కల మల్లారెడ్డి ని ప్రత్యేకంగా సన్మానించడం జరిగిం ది.

# బాధితులకు బిఆర్ఎస్ భరోసా..

## అవసరమైతే బాధితుల పక్షాన కోర్టుకు

## బాధితులకు గుండె ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ, జనవరి 4 (జనంసాక్షి):** కోదాడ పెద్ద చెరువు ఆక్రమించుకున్నారని వారం రోజులలో సమాధానం ఇవ్వాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 372 మందికి నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. నోటీసుల జారీ తో కంటిమీద కునుకు లేకుండా భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలో పేదల నివాసాల సముదాయంలో బాధితులను సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గుండె ధైర్యం చెప్పి ఓదార్చారు.. నోటీసులు జారీ అయిన 372 మందిలో 200 మంది దారిద్ర రేఖ దిగువ బాగానఉండి కూలీ నాలి చేసుకొనే నిరుపేదలు ఉండటం గమనార్హం.... 50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలికెళ్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు.. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతరమయ్యారు.. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు.. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పక్షాన న్యాయ, ప్రత్యక్షపోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు.. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు.. ఇంటి పన్ను ,నీటి పన్ను కరెంటుబిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకు రాలేదని అసహనం వ్యక్తం చేశారు.. కోర్టు నోటీసుల పేరుతో రెవెన్యూ మున్సిపల్ అధికారులు బాధితులను భయభ్రాంతులను చేయటం సమంజసం కాదన్నారు.. అనుమతులు ఇచ్చిన అధికారులే బాధితుల పక్షాన నోటీసులకు సమాధానం చెప్పాలన్నారు. ఓ పక్క కోదాడ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని అపార్ట్మెంట్లు కట్టుకున్న దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని. పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా నిరుపేదలను ఆక్రమణదారులు అనటం శోచనీయమన్నారు. మరొక్కసారి బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని, మీ ఇళ్లకు నేనే భరోసా అని మాజీ ఎమ్మెల్యే బొల్లం బాధితులకు గుండె ధైర్యం కల్పించారు.. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ మాజిక కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు ముఖ్య నాయకులు ఉన్నారు.

# 19 గ్రామాల సర్పంచుల సమిష్టి నిర్ణయం ఫోరం కమిటీ ఏర్పాటు

## సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షుడిగా రామావత్ తులసిరామ్

## సర్పంచుల ఫోరం మండల నూతన అధ్యక్షుడిగా రమావత్ రాజు నాయక్



కొండమల్లేపల్లి, జనవరి 4 (జనంసాక్షి): కొండమల్లేపల్లి మండలంలోని 19 గ్రామాల సర్పంచులు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసుకొని మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షుడిగా రమావత్ తులసిరామ్, సర్పంచుల ఫోరం మండల నూతన అధ్యక్షుడిగా రమావత్ రాజు నాయక్ ను సర్పంచులు అందరూ సమిష్టిగా పాల్గొని ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నుకున్నారు. సర్పంచుల ఫోరం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు 17 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి 02 సర్పంచులు మొత్తం 19 మంది సర్పంచులు పాల్గొన్నారు. సర్పంచుల ఫోరం ఎన్నికలలో కొండమల్లేపల్లి, కేశ్య తండ, గుమ్మడవల్లి, దేవరోని తండ, జానిగాని తండ, దంజీలాల్ తండ, చెన్నారం, ఆంబోతు తండ, గన్యా నాయక్ తండ, వద్య తండ, చింతచెట్టు తండ, దోనియాల, పెండ్లిపాకల, వర్ధమాని గూడెం, గుడి తండ, చెన్నంనేనిపల్లి, రమావత్ తండ, చింతకుంట్ల, గాజీ నగర్ గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం కొండమల్లేపల్లి మండల నూతన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రమావత్ రాజు నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న వివిధ గ్రామాల సర్పంచులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సర్పంచులందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికతో మండల అభివృద్ధికి కొత్త ఊపు రానుందని అన్నారు. నేడు మండల ఫోరం నూతన కమిటీ నియామక పత్రాలను ఎంపిడిఓకు అందజేస్తామన్నారు. గత రెండు రోజుల క్రితం వేసిన కమిటీ చెల్లుబాటు కాదని కొద్ది మంది సర్పంచుల అనాలోచిత నిర్ణయంతో మహిళా సర్పంచులు పాల్గొనకున్నా పాల్గొన్నట్లు హడావిడిగా కమిటీని ఎన్నుకున్నారు. ఆ కమిటీని మండల సర్పంచులందరూ తీవ్రంగా వ్యతిరేకించడంతో కొత్త మండల ఫోరం కమిటీని ఎన్నుకున్నామన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.



# హాలియా పురపాలక సంఘంలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పరిశీలన..

## ఏసీఎల్‌బీ ఆకస్మిక తనిఖీ

**హాలియా, జనవరి 4 జనంసాక్షి:**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హాలియా పురపాలక సంఘానికి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పబ్లికేషన్ అనంతరం ఓటర్ల నుంచి వచ్చిన సవరణలు, మార్పులు?చేర్పులు, అభ్యంతరాల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించేందుకు ఏసీఎల్‌బీ, నల్లగొండ హాలియా పురపాలక సంఘం కార్యాలయంలో ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించిన ఏసీఎల్‌బీ అధికారులు పలు కీలక సూచనలు చేశారు. ఇంటి నంబర్ల ఆధారంగా ఒక వార్డుకు చెందిన ఓటర్లు అదే వార్డు పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే వార్డులో ఉండే విధంగా సవరణలు చేయాలని సూచించారు.అలాగే ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో గరిష్ఠంగా 800 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా పునర్విభజన చేయాలని, హాలియా పురపాలక సంఘం పరిధికి చెందని ఓటర్ల పేర్లను డిలీషన్ లిస్టులో చేర్చాలని అధికారులకు ఆదేశించారు.వచ్చిన మార్పులు, చేర్పుల దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి, ఈనెల 10వ తేదీన ఫైనల్ ఓటర్ జాబితా పబ్లికేషన్ చేయాలని సూచించారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## 3వ మోడ్రన్ కబడ్డీ నేషనల్ బాలుర ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం మూడవ మోడ్రన్ కబడ్డీ నేషనల్ బాలుర ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభమైంది.ఈ నెల 4 నుండి 10వ తేదీ వరకు ఈ క్యాంపును నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కుంభం రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.అత్యంత ప్రజాదారణ పొందిన గ్రామీణ క్రీడ కబడ్డీకి కొత్త వెర్షన్ మోడ్రన్ కబడ్డీ అన్నారు.మోడ్రన్ కబడ్డీ వేగంగా, మరింత ఉత్కంఠభరితంగా సాగుతుందన్నారు. అమర్, గామిని, సంజీవని అనే ఫార్మాట్ లలో మోడ్రన్ కబడ్డీని నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్



రాజారావు, మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి తాడెం రవి కుమార్,మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ పి.అమరేందర్ రెడ్డి, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి, కెవిఎన్ రాజు, జిల్లా అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు,రిటైర్డ్ పిడి వీరయ్య, రామసాని శ్రీనివాస్ నాయుడు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కోదాడ, జనవరి 4 (జనం సాక్షి):
ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల హక్కులను విద్యాశాఖ అమలుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని, వారికి అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సహకారం అందించాలని ప్రముఖ వైద్యురాలు డా.ప్రమీల అన్నారు. ఆదివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతి పురస్కరించుకొని పట్టణంలో జి వి కె బ్యాంకెట్ హాల్ లో జిల్లా స్థాయి టీచర్స్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై విజయ్ కుమార్ ప్రసంగించారు. అనంతరం మాట్లాడుతూ, రెండవ శనివారం సెలవు తప్పక ఇవ్వాలని, అందుకు విద్యాసంస్థలు అన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు కొమ్ము విజయ్ మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు చాలా ఉంటాయి. అలాగే టీచింగ్ అనేది బాధ్యత, విద్యార్థులను బాగా తీర్చిదిద్దే బాధ్యత చాలా కీలకం అయ్యింది. దేశ భవిష్యత్ విద్యారంగం మీదే ఉంటుందనీ, టీచర్స్ దానిలో ముఖ్య భూమిక కాబట్టి శాస్త్రీయంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు జె. నరసింహా రావు మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్స్ విద్యారంగానికి చేస్తున్న సేవలు చాలా విలువైనది. అందుకే ప్రభుత్వం వీరి సమస్యలు తప్పక పరిష్కరించాలి. ఈఎస్ఐ, పి ఎఫ్, బీమాలు తప్పక ప్రతి పాఠశాల అమలు చేయాలి. ప్రైవేట్ టీచర్స్ కి ప్రభుత్వం ఒక కార్పొరేషన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దానికి నిధులు కేటాయించాలని, ప్రతి టీచర్ సర్వీస్ ను మొదటి రోజు నుంచి లెక్కకట్టాలి. అలాగే సావిత్రి బాయి స్ఫూర్తితో టీచర్స్ సమస్యల పట్ల పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరంఈ కార్యక్రమానికి నాగమణి అధ్యక్షత వహించగా మదర్ మదర్ థెరీసా ప్రిన్సిపల్ కనకదుర్గగ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ కవిత టీఎన్జీవో జిల్లా కోశాధికారి పద్మజిల్లా నాయకులు వీరయ్య, ఎస్ నరసయ్య, బత్తిని శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, గురువయ్య, రమేష్ ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

## అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాస్ కు అందజేసిన - పెండం వెంకన్న

చండూరు జనవరి 04 (జనంసాక్షి)
ఆదివారం చండూరు కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దేవాలయ నిర్మాణం కోసం తన వంతు సహాయం గా పెండం వెంకన్న 51,116/- రూపాయలను హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ కమిటీ డాక్టర్ అధ్యక్షులు కోడి శ్రీనివాస్ కు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాస్ మాట్లాడుతూ వారికి వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ న్నానని అన్నారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణం అత్యంత వేగంగా జరుగుచున్నదని ఆరు నెలల లోపు దేవాలయ నిర్మాణం పూర్తవుతుందని దీని గాను భక్తులు అత్యధిక విరాళాలు ఇచ్చి తోడ్పాటు అందించాలని కోరారు.





# రాజపేట తండాలో ఉచిత దంత వైద్య శిబిరం

**మర్రిగూడ, జనవరి 4 (జనంసాక్షి):**
మర్రిగూడ మండలం రాజపేట తండా గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం రాని మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య మరియు నల్లగొండ అద్విక్ దంత వైద్యశాల సౌజన్యంతో డాక్టర్ యామా అజయ్ కుమార్ వైష్ణవి ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరమును నిర్వహించారు. దంత సమస్యలతో బాధపడుతున్న

రోగులను పిప్పి, గార, పాచి, ఎత్తు, వంకర పళ్ళు ను పరిశీలించి మందులను పంపిణీ చేశారు. అత్యవసర శస్త్ర చికిత్సల కోసం నల్లగొండ కి రోగులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు చేరుపల్లి ఈశ్వర్, మల్లేష్, నరేష్, రాజు, జయప్రకాష్, భాస్కర్, బుచ్చప్ప, బాబు, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్.. నో పెట్రోల్

- హెల్మెట్ ధరించకపోతే పెట్రోల్ బంకుల్లో వాహనాలకు పెట్రోల్ పోయబడదు
- ఎన్ సి ఆర్ బి రికార్డుల ప్రకారం దాదాపు 31.5 శాతం వ్యక్తులు హెల్మెట్ ధరించకపోవడంతో మృతి
- మర్రిగూడ మండల పెట్రోల్ బంక్ యజమానులతో కార్యక్రమం పై అవగాహన మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి

**మర్రిగూడ, డిసెంబర్ 4 (జనంసాక్షి):**
హెల్మెట్ ధరించకపోతే పెట్రోల్ బంకుల్లో వాహనాలకు పెట్రోల్ పోయబడదు అని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఎన్.సి.ఆర్.బి రికార్డుల ప్రకారం దాదాపు 31.5 శాతం వ్యక్తులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల చిన్న చిన్న ప్రమాదాల్లో తలకు గాయాలు అయి చనిపోవడం జరుగుతుంది. కావున ఇట్టి ప్రమాదాలను నివారించుట కొరకు 2026 జనవరి నెల మొత్తం నేషనల్ రోడ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ 2026 లో భాగంగా వచ్చే 7 జనవరి 2026 నుండి హెల్మెట్ ధరించకుండా పెట్రోల్ పోయించు కోడానికి పెట్రోల్ బంకుకు వెళ్ళినట్లయితే ఎట్టి పరిస్థితులలో



పెట్రోల్ పోయబడదు పెట్రోల్ బంకు యజమాన్యానికి శనివారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్ట్రిక్ట్ ఆర్డర్స్ జారీ చేశారు. కావున మర్రిగూడ మండల ప్రజ లందరూ తమ ఇంటి నుండి టూవీలర్ మీద బయటకు వెళ్లే సమయంలో, రైతులు పొలం దగ్గరికి వెళ్ళే సమయంలో కూడా తప్పక హెల్మెట్ ధరించి చిన్నచిన్న ప్రమాదాల్లో తమ విలువైన ప్రాణాలను కాపాడుకొని మీయొక్క కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడుకోవాలని మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి కోరారు.



## ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలి

**దేవరకొండ, జనవరి (జనంసాక్షి)**
మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ జాబితాలో పకడ్బందీగా రూపొందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగావారు దేవరకొండ పురపాలక కార్యాలయానికి విచ్చేసి ముసాయిదా ఓటర్ జాబితాను మరియు హెల్ప్ డెస్క్ నందు వచ్చిన పిర్యాదులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో ఎన్నికల ఓటర్ లిస్ట్ కు సంబందించిన పిర్యాదులను మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో క్రెత్ర స్థాయిలో పరిశీలన చేసి ఓటర్ల జాబితాను సరిచేయాలని మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ సిబ్బందికి సూచించారు. అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు. అథెవిధంగా తేది. 05-01-2026 సోమవారం రోజున ఉదయం 11-30 ని.లకు స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారితో సలహాలు సూచనలు స్వీకరించబడునని తెలిపారు. ఈ నెల 9 వ తారీకు వరకు ఓటర్ల జాబితా పిర్యాదులను స్వీకరించి 10 వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం సహాయం.,



**సంస్థాన్ నారాయణ పురం. జనవరి 4 ( జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన నోముల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి చెందిన నోముల యదయ్యకు మాతృదేవోభవ అనాధ ఆశ్రమం చైర్మన్ గట్టుగిరి సహకారంతో 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు,అలాగే దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది.పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న మాతృదేవో భావ అనాథ ఆశ్రమం నిర్వాహకులు గిరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, రాసమల్ల బాలకృష్ణ, ఇటికల రామకృష్ణ, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 4 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ భూదాన్ పోచంపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ అధ్యక్షతన ఆదివారం పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు, పట్టణ ఇన్‌చార్జి దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భూదాన్ పోచంపల్లి పట్టణంలో అత్యధిక స్థానాలు గెలుచుకుని పార్టీ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వాటిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా చేనేత సెల్ కన్వీనర్ గంజి బసవలింగం, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, అధికార ప్రతినిధి రంగారెడ్డి, చెరుకు వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏల శ్రీనివాస్, జి. ప్రభాకర్, బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితతంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వినియోగదారుల మన్ననలు పొందేలా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు సేవలు అందించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీగ్రాండ్ బాంకెట్ హాల్ లో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల రాజధానులకు మధ్యలో ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతుందన్నారు.నూతన గృహాలు నిర్మించుకునే వారికి ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు వారి అభిరుచులకు అనుగుణంగా సేవలు అందించాలన్నారు. టెక్నీషియన్లు విద్యుత్ పనులు నిర్వహించే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఏమైనా కష్టం వస్తే తమను సంప్రదిస్తే తమ వంతు సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ జడ్పిటిసి రాజేష్ నాయక్, తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎస్ కె మహమూద్ అలీ, సలహాదారులు బరిశెట్టి శ్రీనివాస్, ఎస్ కె నబి, ప్రధాన కార్యదర్శి బరిశెట్టి సోమయ్య, సట్ల మధు, రమేష్, రవి, రాముము, జానయ్య, సత్యనారాయణ, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి కానుకగా విడుదల కానున్న కొత్త జానపద గేయం

### ఊట్లపల్లి - పోచంపల్లి శివారులో అలరించిన 'సంధ్య' జానపద పాట షూటింగ్



**గుర్రంపోడు:జనవరి 04(జనంసాక్షి)** గుర్రంపోడు మండలం లోని ఊట్లపల్లి పోచంపల్లి శివారులో ఆదివారం పదం మ్యూజిక్ ఛానల్ వారి షూటింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సంధ్య జానపద గేయాన్ని అనేక సన్నివేశాలతో చిత్రీకరించారు.ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ విజయ్ మాట్లాడుతూ.. రానున్న సంక్రాంతి పండుగ కోసం గుర్రంపోడు మండలంలో ఈ ప్రాంతంలో పొలాలు కొండల మధ్య పాటను చిత్రీకరిస్తున్నామని ఈ ప్రాంతంలో సంధ్య జానపద పాట చిత్రీకరణ చేయడం చాలా సంతోషంగా ఉందని మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన కోఆర్డినేటర్ ఎమ్మాని సతీష్ వర్మ సహకారం తమకు బాగా లభించిందని, గతంలో రెండు పాటలు చిత్రీకరించామని సంక్రాంతి సందర్భంగా ఈ పాట ప్రజల ముందుకు వస్తుందని అందరూ పదం మ్యూజిక్ ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకొని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలు ఎస్ఎం,ఆర్టిస్టులు హీరో బన్నీ యాదవ్,హీరోయిన్ ప్రేమలత చిన్ను,షూటింగ్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల తర్వాత ఒకే చోట చేరి సందడి చేశారు

### 1994-95 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ పలకరింపులు..




**కనగల్లు, జనవరి 4 (జనంసాక్షి)** 30 ఏళ్ల తర్వాత విద్య నేర్పిన గురువులు, పూర్వ విద్యార్థులు ఒకే చోట చేరి హాల్ అంతా ఆటపాటలకు సందడి సందడి చేశారు. మండలంలోని చర్ల గౌరారం ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ధర్వేశిపురం లోని కేవిఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆనాటి విద్య నేర్పిన గురువులతో సమావేశం నిర్వహించుకొని చదువుకునే రోజులలో ఉపాధ్యాయులతో మెలిగిన తీరును గుర్తు చేసుకుంటూ ఒక్కొక్కరు తమ మనోభావాలను పంచుకున్నారు. ఒక సందర్భంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యను నేర్పడమే కాకుండా వారి క్రమశిక్షణలో ఉంచడం మాకు పెద్ద కష్టమయ్యేదని ఆనాటి విద్యార్థులు ఈరోజు ఏదో ఒక రంగంలో స్థిరపడి ఉండడమే కాకుండా ఇప్పటికి మమ్ములను గుర్తుంచుకొని వేదిక పైకి ఆహ్వానించడం మాకెంతో ఆనందంగా ఉంది అంటూనే వారి ప్రసంగం భావోద్వేగంతో సాగింది. ప్రతి విద్యార్థి ఏదో ఒక స్థాయిలో ఉన్నప్పుడే కన్న తల్లిదండ్రులతో పాటు, విద్య నేర్పిన గురువులు ఎంతో సంతోషపడతారని పేర్కొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులకు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి గురువులు ఉల్వాల గోవర్ధన్ రెడ్డి, కత్తుల మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు దే ప. కర్ణాకర్ రెడ్డి, అజయ్, శ్రీశైలం, శంకర్ రెడ్డి, విజయ్, ఎల్లేష్, కిషన్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అధిక "యూరియా వద్దు"..!




"నానో యూరియా " బెస్ట్ అంటున్న నిపుణులు
అధికంగా యూరియా వాడితే పలు అనర్థాలు
రైతులకు అవగాహన కల్పించాలంటున్న పలువురు

**బోనకల్ ,జనవరి 4 (జనంసాక్షి):**
గతంలో అంటే కొన్ని ఏళ్ళ క్రితం రైతులు పేడ , గట్టి పేడ ఎరువులుగా వాడేవారు, భూమి సారవంతం అయ్యి రసాయనఎరువులు లేకుండా పంట పండేది, గతంలో ఎద్దులు పాడి ఉండేది, అసలు ఎరువులు ఖర్చు ఉండేది కాదు, వేప విత్తనాలు ఏరి దానినీ ఎరువుగా రైతులు తయారు చేసి వాడేవారు, ఆముదం చెక్క, పల్లి చెక్క లాంటి వాటితో సొంతంగా ఎరువు తయారు చేసుకునేవారు.ఒకరకంగా కలుపు మొక్క వేసి కొద్దిగా పెరిగాక అలానే పొలంలో దున్ని నీరు కట్టేవారు దానివల్ల భూమికి బాగా సత్తువ వచ్చేది. కానీ నేటి కాలంలో మన పాలకులు ఎరువులు ఇచ్చారు, మొదట్లో వాడినప్పుడు ఎక్కువ దిగుబడి రావడంతో రైతులు కూడా రసాయన ఎరువులకు అలవాటు పడ్డారు.

కాలగమనంలో మార్పులు వచ్చి ఎద్దులు,పాడి పోయి రైతులకు తప్పనిసరిగా ఎరువుల వాడకం మొదలైంది. నేడు రైతులు వాడే ఎరువులలో సింహభాగం యూరియా దే. నేడు రైతులు ఏ పంట వేసినా అధికంగా యూరియా వాడకం అనేది పరిపాటిగా మారింది కారణం రైతుల్లో అవగాహన లోపం కారణంగా చెప్పవచ్చు.పంటలకు యూరియాను అధికంగా వాడవద్దని పలువురు వ్యవసాయ నిపుణులు ,అధికారులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పలువురు జనం సాక్షితో మాట్లాడుతూ యూరియా ను అవసరానికి మించి వాడితే భూమి నిస్సారం అవుతుందన్నారు. అదేవిధంగా యూరియా అతిగా వాడితే మొక్కలు పెలుసుబారి చీడ పీడలు పెరుగుతాయి.

యూరియా అధికంగా వాడటం వలన నేలలో ఉండి పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులు ను నశింప చేస్తుంది.యూరియా ఆమ్ల స్వభావం కలిగి ఉండటం వలన యూరియా అధికంగా వాడటం వలన భూములు ఆమ్ల నేలలుగా మారుతాయి.యూరియా అధికంగా వాడడం వల్ల మొక్కలు గ్రహించగా మిగిలిన నత్రజని, వర్షాలవల్ల, సాగునీటి ద్వారా సమీప నీటివనరులలో చేరి నీటిని కలుషితం చేస్తుంది, తద్వారా మనుషుల, ఇతర జంతు జాలాల ఆరోగ్యం పై పెను ప్రభావం చూపిస్తుంది. భూమిలో నిల్వ ఉండిపోయిన అధిక నత్రజని తదుపరి పంటలకు చేటు చేస్తుంది. మొక్కలు సరిగా పెరగక దిగుబడులు తగ్గిపోతాయి. కాబట్టి రైతులు అధిక యూరియా వాడకమును తగ్గించి ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాల్సిందిగా పలువురు వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు.

యూరియా వేసిన తరువాత పంటలకు 30 నుండి 35% వరకే మొక్కలకు అందుతుంది మిగతాది గాలిలోకి ఆవిరి రూపంలో భూ పొరలలోకి , భూగర్భ జలాల్లో కలిసిపోతుంది. కానీ నానో యూరియా అనేది పంట ఆకుల పైన స్ప్రే చేయడం ద్వారా 80 నుండి 90% పంట పొలానికి ఉపయోగపడుతుంది. ఒక హాఫ్ లీటర్ నానో యూరియా ఒక 45కేజీల బ్యాగ్ తో సమానం. ఒక హాఫ్ లీటర్ నానో యూరియా ఒక ఎకరాకు సరిపోతుంది. నేటి ఆధునిక కాలంలో కొంతమంది యువ రైతులు ఆర్గానిక్ ఎరువుల తయారీతో వాటిని వినియోగించి అధిక దిగుబడును పొందడమే కాకుండా ఆర్గానిక్ ఉత్పత్తుల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలను గడిస్తున్నారు .కానీ సామాన్య మధ్యతరగతి రైతులు వీటిపై అవగాహన లేక ఆధునిక రసాయన ఎరువులను ఉపయోగిస్తూ అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. కాబట్టి దీనిపై చదువుకున్న యువత మేధావులు పాలకులు వ్యవసాయ నిపుణులు శాస్త్రవేత్తల పై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పాలించే ప్రభుత్వాలు రైతులకు విస్తృత అవగాహన కల్పించడం కోసం గ్రామాలలో కళాకారుల చేత రైతులకు అవగాహన కల్పించాలని పలువురు జనం సాక్షితో తెలిపారు.

**శ్రీనివాస్ యార్లగడ్డ, బోనకల్**

## హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా కేస శేఖర్ ఏకగ్రీవ ఎన్నిక

**హాలియా, జనవరి 4 జనంసాక్షి:**
హాలియా గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా కేస శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా అంకి శెట్టి రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హాలియా పట్టణంలోని వైభవ్ బ్రాంకెట్ హాల్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి సేటు, ఆర్యవైశ్య అనుముల మండల అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య, వజ్ర తేజ క్లస్టర్ ఫార్వర్డ్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు వెంకన్న, హాలియా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, హాలియా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్, సాయిబాబా గుడి అధ్యక్షుడు తేలపోలు శేఖర్ పాల్గొన్నారు. అలాగే హాలియా పట్టణ యువజన అధ్యక్షుడు బచ్చు సతీష్, వూర వేణు, నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదెళ్ల లింగయ్య, కొత్త మాసు శ్రీనివాస్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య, కొండూరు వెంకటేశ్వర్లు హాజరయ్యారు.రామాలయం గుడి కోశాధికారి రేపాల వెంకన్న, సముద్రాల దామోదర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొండూరు శోభన్ బాబు, రీజియన్ చైర్మన్ గందే మహేష్, జోన్ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు, కట్ట మనోహర్, వీరమల్ల అరవిందు, రేపాల సంతోష్, గార్లపాటి మహేష్, చిట్టిపోలు వెంకన్న, చీదల్ల శ్రీకాంత్, నాగేశ్వరావు, ఐ డొనేషన్ అధ్యక్షుడు కొత్తూరు రామయ్య పాల్గొన్నారు.వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరమల్ల కళావతి, కోశాధికారి పాంపాటి నిర్మల దేవి, ఆర్యవైశ్య సంఘ నాయకులు, వాసవి క్లబ్ సభ్యులు, వనితా క్లబ్ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



## వెనిజులా అధ్యక్షుని కిడ్నాప్ చేసిన అమెరికా అధ్యక్షుడు డ్రోనాల్ ట్రంప్ ఖండించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ

**భువనగిరి, జనవరి 4(జనంసాక్షి)**
వెనిజులా అధ్యక్షుని భార్య భర్తలను కిడ్నాప్ చేయడం ప్రపంచ దేశాలని దిగ్భ్రాంతి గురి అయింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో నిరసన తెలపడం జరిగింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలపడం జరిగింది. రెండవసారి గెలిచిన నుండి డోనాల్డ్ ట్రంప్ అనేకమైన టాక్సు పెంచుతూన్న తరుణంలో అమెరికా నుండి కొనుగోలు చేసే చమురు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని ప్రపంచ దేశాలు దూరం అవుతున్నవి. మన పక్కనున్న వెనుజుల చిన్న దేశం ప్రపంచంలోనే చమురు నిక్షేప్తాలు అధికంగా ఉన్నవి. వాటి వలన రష్యా ఆయిల్ కూడా దాదాపు వెనిజులకూడాయిల్ తరాలోనే ఉంటుంది అందుకే భారత్ చైనా లాంటి దేశాల అక్కడ్నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. వెనిజులలో ఉత్పత్తి పెరిగితే అది అమెరికా కు ప్రత్యాయంగా తయారవుతుంది. భారతదేశం కూడా నెమ్మదిగా వెనుజులవైపు వెళుతున్నాయి. ఫలితంగా రష్యా ఎకానమిక్ దెబ్బతింటుంది. అలాగే ఉక్రెయిన్ మీద యుద్ధం చేస్తే సామర్థ్యాలు కూడా సన్నగిల్లు తాయి. ఆ విధంగా రష్యాను అమెరికా కట్టడి చేస్తు న్నట్లు అవుతుంది. అదే సమయంలో అత్యధిక నిలువ లు తన గుప్పెట్లో ఉంచుకోవడం ద్వారా అంత ర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ మార్కెట్లు పైన ఆధిపత్యం దక్కించుకునేందుకు అవకాశం ఉంది. ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిగా అమెరికా మారింది. రాబోయే రోజుల్లో వెనుజుల విపక్షాలు అమెరికా దాని మిట్టదేశాలు చేతిలోకి వెళ్తే అంతర్జాతీయంగా ఆయిల్ మార్కెట్ తేరు తేనెలు మారవచ్చు భవిష్యత్తులో ఓపెన్ దాన్ని మితదేశాలు సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉందని వెనిజులా దేశాన్ని మన గుప్పెట్లో పెట్టుకొని చమరు ఆధిపత్యం చేయాలని అమెరికా చూస్తా ఉంది. దీని ప్రతి ఒక్కరు ప్రపంచవ్యాప్తంగా ఖండించాలని పట్టణ కన్వీనర్ మాతయ్య గారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొత్త లక్ష్మయ్య, శంకర్ జయ్య, వహీద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి -14 వ వార్డు సీపీఎం నాయకులు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను సరి దిద్దాలని14వ వార్డు సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ను కలిసి ఆదివారం వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగి పోకుండా గతంలో ఉన్న విధంగా ఓటర్ల జాబితాను కొనసాగించా లని, అదేవిధంగా ఈ వార్డు నుండి వేరే వార్డులకు వెళ్లిన ఓటర్ల జాబితాను తక్షణమే సవరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు 4 శాఖ కార్యదర్శి రేపాకుల వీరస్వామి,సహాయ కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ కొమ్మ యోన,ఇందిరాల నరసింహారావు,ఇందిరాల నరేష్, జడ సాయి, జడ రవి,ఇందిరాల రాజేష్, రేపాకుల నవీన్, ఇందిరాల శివ, శివ గోపి పాల్గొన్నారు.



## భువనగిరి పట్టణంలోని 700 సర్వే నెంబర్ లో పట్టాలు ఇచ్చిన వారికి స్థలం చూపించాలని ఈనెల డిసెంబర్ 7న ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయండి

**భువనగిరి, జనవరి 4(జనం సాక్షి)**
భువనగిరి పట్టణంలో అనేకమార్లు ఇండ్ల స్థలాల కోసం అనేక ఉద్యమాలు చేసిన పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపించ లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఆరు నెలల క్రితం 700 సర్వే నెంబర్లు పట్టాలు ఇచ్చిన వారికి ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారికి అందరూ కలిసి 700 సర్వే నెంబర్లు గుడిసెలు వేసుకున్న సందర్భంగా కలెక్టరు ఆర్డీవో ఎమ్మార్వో పట్టాదారులకు హామీ ఇవ్వడంతో ఆ స్థలం నుంచి వెళ్లవలసి వచ్చినది నెల రోజులలో ఆ భూమిని సదురు చేసి పట్టాదారులకు ఇస్తామని హామీ మేరకు పోలీసులు కూడా జోక్యం చేసుకొని ఒక నెల రోజులు సమయం ఇవ్వాలని కోరినప్పటికీ 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు అధికారులు ఎలాంటి స్పందన లేకుండా ఉన్నారు. స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని ఇల్లు లేని వారికి అందరికీ పట్టాలు ఇవ్వాలని అందుకే ఈనెల డిసెంబర్ 7న తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నాను చేయాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

ఈ ధర్నాకు ఇల్లు లేని అందరూ నిరుపేదలందరూ పాల్గొని ధర్నాలు జయప్రదం చేయవలసిందిగా తెలిపారు. ఈ సమావేశానికి పట్టణ కార్యవర్గ సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య,వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో “సర్పంచ్”లు

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## వినూత్న రీతిలో కోతులను తరుముతున్న బోనకల్ సర్పంచ్







**బోనకల్ ,జనవరి 04 (జనంసాక్షి):** దాదాపు రెండేళ్ల పాటు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామాలు ఇటీవలే నూతనంగా ఎన్నికైన సర్పంచుల తో కొత్త రూపును సంతరించుకుంటున్నాయి. తొలి సంతకం చేసిన నాటి నుండే కొంతమంది సర్పంచులు తమ గ్రామాలలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దృష్టి సారిస్తున్నారు. బోనకల్ మండల వ్యాప్తంగా ఆయా గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు పలు సమస్యలపై దృష్టి సారిస్తూ వారి పరిధిలోని పనులను చేయిస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులే ఆధారం, అయితే నిధులు ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున ఈ లోపు తమ సొంత నిధులతో పలు సమస్యలను పరిష్కరించేందుకు కొంతమంది సర్పంచులు రంగంలోకి దిగారు. ముఖ్యంగా బోనకల్ మండల కేంద్రమైనటువంటి బోనకల్ గ్రామ సర్పంచ్ జ్యోతి, ఉపసర్పంచ్ కొండ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో పనులు చేస్తూ చింపాంజీ డ్రెస్సుల వేషధారణతో, పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా గ్రామంలో ప్రతిరోజు తిరుగుతూ కోతులను తరిమికొడుతున్నారు. ఈ చర్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారటమే కాకుండా పలు గ్రామాల సర్పంచులు ఇదే ఫార్ములాను అనుసరించుటకు ప్రణాళికలు వేసుకుంటున్నారు. అదేవిధంగా గ్రామంలో మొత్తం వీధి దీపాలను అమర్చి రాత్రివేళ చీకట్లను పారద్రోలారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ల చేత , అదేవిధంగా డోజర్ తో రోడ్ల వెంబడి చెత్తను శుభ్రం చేస్తున్నారు. ఈ విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గాలు ప్రజాసేవలో నిమగ్నం కావడం పట్ల పలువురు గ్రామ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ప్రజా ప్రతినిధులు ఇదే వరవడిని కొనసాగిస్తూ గ్రామాల్ని అభివృద్ధి చేయాలని పలువురు ప్రజలు కోరుకుంటున్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు కాబట్టి గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది కావున విరివిగా గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నూతనంగా ఎన్నికైన సర్పంచులు కోరుకుంటున్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయా గ్రామాల ప్రజలు సర్పంచ్ లను ఎన్నుకున్నారు. కాబట్టి గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామంలోని మేధావులు, చదువుకున్న యువత, అఖిలపక్ష పార్టీ నాయకులతో చర్చించి గ్రామ సభలలో తీర్మానించి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



## సర్పంచ్ మాచినేని రాజాకు డిగ్రీ మిత్రులు ఘన సన్మానం

**పెనుబల్లి,జనవరి4(జనంసాక్షి)** పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మాచినేని రాజాకు తన డిగ్రీ మిత్రులు ఆదివారం లంకపల్లిలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మాచినేని రాజా తో పాటు సత్తుపల్లి జేవిఆర్ డిగ్రీ కళాశాలలో తనతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు మిత్రుడు రాజాకి అభినందనలు తెలియజేశారు, మిత్రుడు సర్పంచిగా ఎన్నికైన సందర్భంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ సర్పంచిగా తన గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కే ప్రసాద్, ఆర్ ప్రసాద్, రాంబాబు,చంద్రశేఖర్, రాఘవ, వరలక్ష్మి, శ్రీలక్ష్మి, రజిత, స్వరూప, సునీత, మాధురి, కోటేశ్వరరావు తదితర మిత్రులు ఉన్నారు.

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం



**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో ఆదివారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, కుక్కడపు శ్రీను,వీరవెల్లి రామ్మూర్తి, చిత్తలూరి శ్రీధర్, కక్కిరేని విజయ్, షీలా శంకర్, రాజు, సంతోష్, బిక్షపతి, ప్రేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రచార జాతకు ఘన స్వాగతం

### ఎర్రజెండాల రెపరెపలు, ద్విచక్ర వాహనాలతో కొనసాగిన ర్యాలీ



**ఖమ్మం రూరల్,జనవరి 04 (జనంసాక్షి):** సిపిఐ వందేళ్ళ వేడుక విజయవంతంలో భాగంగా చేపట్టిన ప్రచార జాతకు ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడులో ఆదివారం ఘన స్వాగతం లభించింది. ఈ జాత రాష్ట్ర రైతు సంఘం నాయకులు మిడకంటి చిన్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రజెండాల రెపరెపలతో ద్విచక్ర వాహనాల ర్యాలీగా కొనసాగింది. ఇక్కడి నుంచి ఎం, వెంకటయ్య పాలెం, పల్లెగూడెం, ముత్తగూడెం, ఎదులాపురం మీదుగా వరంగల్ క్రాస్ రోడ్ లో ముగిసింది. ఈ సందర్భంగా ఆరె కోడులో సిపిఎం సర్పంచ్ ఆరంపుల రమాదేవి జాతకు సంఘీభావం తెలిపారు. అలాగే ఎం.వి పాలెం లో అమరవీరులు గంగవరపు విజయ్ కుమార్ విగ్రహాలకు జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముత్తగూడెంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, వరంగల్ క్రాస్ రోడ్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రచార జాతకు స్వాగతం పలికి వందేళ్ల వేడుక విజయవంతం పై కార్నర్ మీటింగ్లో ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాజాత పాటలు, కామ్రేడ్లర్ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాలలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, అజ్మీర రామ్మూర్తి, మహిళా సంఘం నాయకురాలు సీతామహాలక్ష్మి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పగిళ్ల వీరభద్రం, లింగ వెంకట నారాయణ , బూర నాగేశ్వరరావు, పాసంగుల చందర్రావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , మండల సమితి సభ్యులు, గిరిజన సంఘం నాయకులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ సంఘం సభ్యులు, పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సృజన, ఆరె కోడు ఉప సర్పంచ్ కొరివిరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ కర్మాగారంలో ప్రమాదం

### బాధితునికి స్థానిక సర్పంచ్ గుగులోత్ కిషోర్ నాయక్ పరామర్శ



**బూర్గంపహాడ్ జనవరి 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో ఆదివారం ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడి చేతికి గాయాలయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సారపాక కు చెందిన బత్తుల కిషోర్ ఐటీసీ పీఎస్పీడీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజువారీ విధుల్లో భాగంగా కర్మాగారంలో వన్ ఏ మిషన్లో రివైండర్ వద్ద పేపర్ రీల్స్ కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిషోర్ కుడి చెయ్యి రివైండర్ కు తాకడంతో గాయమైంది. వెంటనే స్థానికంగా ఉన్న కార్మికులు ఐటీసీ డిస్పెన్సరీలో ప్రథమచికిత్స చేయించి స్కానింగ్ నిమిత్తం భద్రాచలం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ప్రాణాపాయం లేకపోయినప్పటికీ కిషోర్ కుడిచేతికి గాయం కావడంతో ఆసుపత్రిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ నాయక్ భద్రాచలంలో చికిత్స పొందుతున్న కార్మిక బాధితుడు కిషోర్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఐటీసీ యాజమాన్యం కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పూర్తిస్థాయి వైద్యం అందేలా చూడాలని, ఐటీసీలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

### ఏ బి బ్రదర్స్ చికేన్ సెంటర్ని ప్రారంభించిన

## కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ పట్టణంలోని గిరిజనగర్ తండా కు చెందిన పద్మనగేష్ కు చెందిన నూతన చికేన్ సెంటర్ ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఆదివారం ప్రారంభించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రమావత్ ఉపెందర్ నాయక్,హరి నాయక్, కళ్యాణ్ నాయక్, నాగార్జున నాయక్, నిరంజన్, అంజ్య, బిక్కు,రమేష్ నాయక్,మోతిరాం నాయక్, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

జనం సాక్షి , దేవరకొండ

